# 27న సీఎం సభకు భారీ ఏర్పాట్లు

**పోలీస్ కమిషనర్‌తో కలసి వైసీపీ నేతల సభా స్థలి పరిశీలన**



**విశాఖపట్నం, జనవరి 21, మేజర్‌న్యూస్ :** విశాఖ నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు వైసీపీ అధినేత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 27న నగరానికి రానున్నారు. ఆ రోజు భీమిలి నియోజక వర్గంలోని తగరపు వలస జాతీయ రహదారిని ఆనుకుని భారీ బహిరంగ సభ నిర్వహించ నున్నారు. ఆ సభ ఏర్పాట్లు కోసం ఆదివారం వైసీపీ ముఖ్య నేతలంతా ఆ ప్రాంతాన్ని సందర్శించారు. భారీ ఎత్తున ఆ సభ నిర్వహించాలని ఇప్పటికే ఆ పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఎన్నికల మొదటి సభ కావడంతో ఉత్తరాంధ్ర నుంచి పెద్ద ఎత్తున నిర్వహించాలని పార్టీ భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది. ఉత్తరాంధ్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, విజయనగరం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా మిగతా 2లో






## అట్టహాసంగా పూసపాటిరేగ మండలం
# జనసేన పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం

**- మాధవి లోకంకి ఘన స్వాగతం పలికిన జనసైనికులు, వీరమహిళలు**



**విజయనగరం టౌన్ జనవరి 21మేజర్‌న్యూస్:** నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ మండలం పూసపాటి గ్రామంలో జనసేన పార్టీ నూతన కార్యాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి లోకం మాధవి గారి చేతుల మిగతా 2లో

# జనసేనతోనే రాష్ట్రం భవిష్యత్

**పవన్ నాయకత్వం వర్ధిల్లాలి**
**జనసేనతో కలిసి పని చేస్తా**
**- మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ**





**అనకాపల్లి, జనవరి 21, మేజర్ న్యూస్:** సంక్షేమం - అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి పరిపాలన సాగాలి అని భావించే జనసేనతోనే రాష్ట్రానికి భవిష్యత్ బాగుంటుందని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ హాలులో ఆదివారం నిర్వహించిన కొణతాల ఆత్మీయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలిసి ఉత్తరాంధ్ర అభివృద్ధికి చర్చించామని, పవన్ పట్టుదలతో ఒక మాట అంటే ఏ స్థాయి అయినా వెళతారని,

**రాక్షసుల పాలనతో రాష్ట్రం విచ్ఛిన్నమౌవుతుందని,**

పోరాట ప్రతిమతోనే రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అన్నారు. రాష్ట్రంలో నేడు వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని, ఆర్థిక వ్యవస్థ దివాలా దిశగా దిగజారుతోంది అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో కూడా ఇంత క్షోభ చూడలేదని అన్నారు. వ్యవసాయం కుదేలు అవుతుందని ఉత్తరాంధ్రలో 30 లక్షల ఎకరాల సాగు భూమి ఉన్నా కేవలం 8 లక్షల ఎకరాలు మాత్రమే సాగు అవుతుందని, గోదావరి జలాలు వంశధార వరకు అనుసంధానం వంటి నదుల అనుసంధానం చేయడమే సుజల స్రవంతి పథకం అని మిగతా 2లో

# ప్రజలందరి సంక్షేమమే జగనన్న లక్ష్యం

## బడుగుల బ్రతుకుల్లో వెలుగులు జగనన్నకే సాధ్యం: వైయస్సార్సీపి పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి పేరాడ తిలక్



**నరసన్నపేట జనవరి 21 మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం మాకి వలస గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం రెండు వందలవరోజు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న శ్రీకాకుళం వైయస్సార్సీపి పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి పేరాడ తిలక్ మాట్లాడుతూ ప్రజలందరి సంక్షేమమే జగనన్న లక్ష్యమని రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించడం ప్రజల సంతృప్త స్థాయిని పరిశీలించడం ముఖ్యమంత్రిలక్ష్యంగా ఎన్నుకున్నారని, స్వాతంత్ర అనంతరం 75 సంవత్సరాలుగా ఏ ముఖ్యమంత్రి సాధించని ప్రగతి, సంక్షేమము పేద ప్రజలకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, పేద ప్రజలందరూ మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ఏ ఇంట చూసినా సంక్షేమముతో పేద ప్రజలు మళ్లీ జగనన్న కోసం ఎదురుచూస్తున్నారని, ప్రజలే స్వచ్ఛందంగా విజయోత్సవ సభలు నిర్వహించడం ఇటువంటి ప్రజాస్పందనను చూసి వైయస్సార్సీపి పార్టీ కార్యకర్తగా ఎంతో ఆనందాన్ని పొందుతున్నామని, వైయస్సార్ సిపి పార్టీ నాయకుల సమిష్టి కృషితో నరసన్నపేట నియోజకవర్గంలో 200 రోజు విజయోత్సవ సభలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయితే తమ జీవితాల్లో మళ్లీ వెలుగులు నిండుతాయని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారని పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి పేరాడ తిలక్ అన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో దాసన్న లభిస్తున్న ప్రజా ఆదరణ అమోఘమని, ప్రజలలో దాసన్న నాయకత్వంపై ప్రేమ అభిమానాలు ఈ సభతో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని ఇంతటి ప్రజాదరణ కలిగిన నాయకులు ధర్మాన కృష్ణ దాస్ అన్నను, పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి అయిన నన్ను, జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థులను ప్రజలు ఎన్నుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మిగతా 2లో






## ఏం చేయడానికైనా
# బీజేపీ సిద్ధం

**ఏయూ మైదానాన్ని ఊడ్చేసిన ఎంపీ జీవీఎల్**



విశాఖపట్నం, జనవరి 21, మేజర్‌న్యూస్ : ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల సంక్రాంతి సంబరాలను నిర్వహించిన ప్రదేశంలోనే బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్స్ లో సంక్రాంతి సంబరాలను ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించిన నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ సంబరాలలో పాల్గొని పండుగనుమిగతా 2లో

# పోలీస్ క్వార్టర్స్ నిర్వహణ దారుణం..!



**వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశం**
**సందర్శించిన సీపీ రవి శంకర్**

విశాఖపట్నం, జనవరి 21, మేజర్‌న్యూస్ : కరాస పోలీస్ క్వార్టర్స్ ను ఆదివారం నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్ సందర్శించారు. క్వార్టర్స్‌లో దాదాపుగా అన్నీ భవనాలను పూర్తిగా గమనించారు. గృహాలను, మూడవ అంతస్తులో ఉండే గృహాల సీలింగ్ లకు మరియు కొన్ని క్వార్టర్స్ కు మరమత్తులను తక్షణమే చేపట్టాలని, డ్రైనేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అన్నీ భవనాలకు కొత్తగా పెయింటింగ్ వేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు మరీ ఇంత దారుణంగా క్వార్టర్స్ వుంటే అందులో ఎలా ఉండగలుగుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. మెన్ వెల్ఫేర్ లో భాగంగా ఎయిర్ పోర్ట్ పోలీసు స్టేషన్ పరిధిలో కరాసలో






# దోపిడీ రాజ్యాలను కూల్చి కార్మికరాజ్యం స్థాపనే ప్రజలకు విముక్తి

**-లెనిన్ శత వర్ధంతి సభలో మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ**

**విశాఖపట్నం, జనవరి 21, మేజర్‌న్యూస్ :** ప్రపంచంలో దోపిడీ రాజ్యాలను కూల్చి కార్మిక రాజ్యాలు స్థాపించిన నాడే ప్రజలకు దోపిడీ నుండి విముక్తి కలుగుతుందని మాజీ ఎమ్మెల్సీ, ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎం.వి.ఎస్.శర్మ తెలిపారు. సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగదాంబ వద్ద గల నండూరి ప్రసాదరావు భవనం సిఐటియు ఆఫీస్‌లో శత వర్ధంతి సభ పార్టీ సీనియర్ నాయకులు జి.ఎస్.రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభానికి ముందు లెనిన్ చిత్రపటానికి ఎం.వి.ఎస్.శర్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, సీనియర్ నాయకులు పెతకంశెట్టి వెంటకరెడ్డి, జి.యస్.రాజేశ్వరరావులు మిగతా 2లో

# బీచ్ రోడ్డులో శ్రీరామ రథయాత్ర

## పాల్గొన్న బీజేపీ టీడీపీ జనసేన నేతలు



**విశాఖపట్నం, జనవరి 21, మేజర్‌న్యూస్ :** అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా విశాఖలో శ్రీరామ భక్తులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జై శ్రీరాం అంటూ నినాదాలతో నగర వీధులు మార్మోగేలా చేస్తున్నారు. ఆదివారం బీచ్ రోడ్ లో కాళీమాత ఆలయం నుంచి శ్రీరామ రథయాత్ర ను జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, మాజీ ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, విష్ణుకుమార్ రాజు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ తదితరులు స్వామివారి రథయాత్ర లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అయోధ్యలో శ్రీ రాముల వారి సేవలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రామభక్తులు నినాదాలతో రథయాత్ర ఉత్సాహంగా జరిగింది.











# అంగన్వాడి కార్యకర్తల చలో విజయవాడకు అనుమతులు లేవు

**అనకాపల్లి, జనవరి 21, మేజర్ న్యూస్:** అంగన్వాడి వర్కర్స్ చలో విజయవాడ కార్యక్రమానికి పోలీసులు అనుమతి లేదని జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మురళీకృష్ణ ఈ మేరకు ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.అంగన్వాడీ కార్యకర్తలు తలపెట్టిన ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి మరియు చలో విజయవాడకు అనుమతులు లేనందున అంగన్వాడి కార్యకర్తలు సమూహాలుగా విజయవాడ వెళదామనే ఆలోచనను విరమించుకుని పోలీసులకు సహకరించాలని మరియు పలువురి రెచ్చగొట్టే మాటలకు స్పందించి ఎటువంటి హింసాత్మకమైన నిరసన కార్యక్రమాలలో పాల్గొన రాదని విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనరాదని, పోలీసులకు సహకరించి సమయమనం తో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు మరియు నాయకులకు విజ్ఞప్తి చేశారు.

# 27న సీఎం సభకు భారీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

దానిని పూర్తిగా ఈ ప్రభుత్వం విస్మరించారన్నారు. ఇతర రాష్ట్రాలకు పనుల కోసం వెళ్లి చనిపోతున్నవారిలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల వంటి ప్రాంతాల ప్రజలే ఎక్కువగా ఉన్నారని అన్నారు. జనసేన మానిఫెస్టోలో ప్రతి చేతికి పని – ప్రతి ఎకరానికి నీరు హామీ పొందు పరిచారని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా యువత కృషి చేయాలని అన్నారు. ఉత్తరాంధ్రలో అవసరమైన అన్ని వనరులు సమృద్ధిగానే ఉన్నాయని, వాటిని అధికార పార్టీ నేతలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రత్యేక రైల్వే జోన్, రాష్ట్ర విభజన హామీల సాధన కై కేంద్ర ప్రభుత్వంతో ఉద్యమానికైనా కలిసి పోరాడదాం అని పవన్ చెప్పారని అన్నారు. మూడు రాజధానుల ప్రకటనతోనే రాష్ట్రం నవ్వులపాలైందని, విశాఖ స్టీల్ ప్లాంటే మా రాజధాని, మాకు మరో రాజధాని అవసరం లేదని విశాఖ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు గా సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను అధికార పార్టీ నేతల నిర్లక్ష్యం వలనే కేంద్రం ప్రైవేట్ పరం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల లక్ష్మీ నారాయణ రావు( పెదబాబు), కొణతాల బాల సుబ్రహ్మణ్యం, గండి బాబ్జీ, మాజీ ఎంపిపి గండి రవి, కాంద్రేగుల చందు, చదరం నాగేశ్వరరావు, కొణతాల అభిమానులు తదితరులు పాల్గొన్నారు

**తండ్రి, తనయుడి కి పొంతన లేదు.**

తండ్రికి మించిన తనయుడు అవుతాడు అనుకొని ఒక్క ఛాన్స్ పేరుతో ఓట్లేసి గెలిపించిన ప్రజలకు జగన్ చుక్కలు చూపించారని, మరోసారి ఆయనను ప్రజలు నమ్మరని అన్నారు. రాష్ట్రంలో పాలనను ప్రజలు గమనిస్తున్నారని, ఇంత ఘోరంగా మునుపెన్నడూ లేదని అన్నారు.

**జగన్ పార్టీలో నాయకులు లేరు కూలీలే.**

ఉద్యమం చేసే స్వేచ్ఛ జగన్ పార్టీలో లేదని, నాయకులకు మాట్లాడే స్వేచ్ఛ లేనప్పుడు నాయకత్వం ఎలా మెరుగు పడుతుందని, కూలీలు గానే ఉన్నారని అన్నారు. నాడు ఆ పార్టీ కండువా అందుకే వద్దనుకుని రాజకీయాలకు దూరంగా ఉన్నానని, పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కూడా ఉద్యమాల తోనైనా రాష్ట్రాన్ని రాక్షస పాలన నుంచి కాపాడాలని చూస్తుందని, అందుకే జనసేనతో కలిసి పనిచేసేందుకు సిద్ధం అయ్యానని అన్నారు.

## 27న సీఎం సభకు భారీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు శాసనమండలి సభ్యులు తలశిల రఘురాం, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అవంతి శ్రీనివాస్ రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గ సమన్వయకర్త కేకే రాజు, నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వైవీ సుబ్బారెడ్డి వైసీపీ ముఖ్య నేలతో భేటీ అయ్యారు. ఆరోజు జరిగే కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాలను చర్చించారు.

## జనసేన పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల జనసేన సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు వీర మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూసపాటిరేగ జంక్షన్ నుంచి ర్యాలీగా సుమారు 500 మంది ప్రజలతో లోకం మాధవికి హారతులు పూలమాలలతో ఆహ్వానం పలికారు. లోకం మాధవి మాట్లాడుతూ పూసపాటిరేగలో కార్యాలయం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, మండల కార్యవర్గ సమావేశాలు నూతనంగా ప్రారంభించిన కార్యాలయంలోని ఏర్పాటు చేస్తామని కార్యకర్తలకు వీర మహిళలకు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన గురించి మాట్లాడుతూ 2019లో మహిళలను యువతను మాయమాటలు చెప్పి నమ్మించి జగన్ అధికారంలోకి వచ్చాడని వచ్చిన తర్వాత వైసీపీ కార్యకర్తలను వాలంటీర్లుగా పెట్టుకొని ఇప్పుడు రకరకాల పనులకు వారిని వినియోగించి మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మద్యపాన నిషేధం పేరు చెప్పి మహిళలకు మోసం చేసి కల్తీ మద్యన అంటగట్టి ప్రజల్ని దగ్గర డబ్బులు దోచేస్తున్నారని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన టిడిపి ప్రభుత్వ స్థాపనకు తమకు పూర్తి మద్దతు తెలియజేయాలని ప్రజలను కోరారు

## ప్రజలందరి సంక్షేమమే జగనన్న లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ కావాలని ప్రజలందరూ ఉవ్విళ్లూరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, నరసన్నపేట నియోజకవర్గ వైయస్ఆర్సీపీ నాయకులు వైయస్సార్సీపి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీచ్ రోడ్డులో శ్రీరామ రథయాత్ర

మొదటి పేజీ తరువాయి)

ఉన్నటువంటి మెన్ పోలీస్ క్వార్టర్స్ ను సందర్శించారు. ఈ సందర్భనలో సీ.పీ గారితో పాటుగా డి.సి.పి-2 కె.ఆనంద రెడ్డి , ఏ.సి.పి.లు, అర్మడ్ రిజర్వ్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏం చేయడానికైనా బీజేపీ సిద్ధం

మొదటి పేజీ తరువాయి

జరుపుకున్నారు కానీ, ఆ తరువాత జరగాల్సిన శుభ్రత కార్యక్రమం మాత్రం మరిచారన్నారు. ఈ మైదానం అపరిశుభ్రంగా ఉందన్న సంగతి మా దృష్టికి వచ్చిన వెంటనే మావంతు బాధ్యతగా మేమే స్వయంగా 50 మంది కార్యకర్తలతో కలిసి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టి చెత్త మొత్తాన్ని గోనె సంచులలో కట్టి పారిశుద్ధ్య కార్మికులకు అందించి ఈయొక్క మైదానాన్ని శుభ్రం చేశామని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అంటే ఏం చేసినా బాధ్యతగా చేస్తుందని, ఏ తప్పులు దొర్లినా వాటిని తామే స్వయంగా రంగంలోకి దిగి, ఎవరి నిర్లక్ష్యం వల్లనో ప్రజలకు, ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగినా వెంటనే పరిష్కరిస్తుందని, బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు ఆనందాన్ని అందించడమే కాకుండా చెత్తను శుభ్రం చేయడంలో కూడా ముందుంటారని, దానికి నిదర్శనం శుభ్రం చేయక ముందు, శుభ్రం చేసిన తరువాత ఉన్న ఈ మైదానమేనని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు భారతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ధోని నాగరాజు, కూరాడ పావని, రామకృష్ణ, కేవీ రమణ మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోపిడీ రాజ్యాలను కూల్చి కార్మికరాజ్యం స్థాపనే ప్రజలకు విముక్తి

మొదటి పేజీ తరువాయి

పూలమాల వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ మార్క్స్, ఏంగెల్స్ సిద్ధాంతాన్ని లెనిన్ ఆచరణలో పెట్టి రష్యాలో దోపిడీ వ్యవస్థను కూల్చి కార్మికవర్గరాజ్యాన్ని స్థాపించి నాయకత్వం వహించాడు లెనిన్. అనేక ఆటుపోటులు ఎదుర్కొన్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా మానవాళికి విముక్తి కలిగించే విధంగా కృషి చేసిన వ్యక్తి. కార్మిక రాజ్యం స్థాపించడానికి ఒక్క కార్మికులతోనే సాధ్యం కాదని, దానికి కార్మిక, కర్షక మైత్రీ చాలా అవసరమని భావించి ఆచరణలో పెట్టారన్నారు. కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని అమలు జరిపి ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలన సాగించారన్నారు. 1917లో రష్యాలో విప్లవం సాధించి సుదీర్ఘకాలం ప్రజాపరిపాలనసాగించారన్నారు. రష్యాలో సోషలిస్టు ప్రభుత్వం వచ్చాక భారతదేశంలో భారీ పరిశ్రమలు పెట్టేందుకు యంత్రాలను ఇచ్చి తోడ్పాటు అందించందన్నారు. అటువంటి మహానీయుడికి సిపిఎం పార్టీ నివాళర్పిస్తుందన్నారు. నేడు భారతదేశంలో మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగాన్ని అమ్మేయడం, మూసివేసే పనిలో ఉంది. పెట్టుబడిదారులకు లాభాలకోసం పనిచేస్తున్న దోపిడీ ప్రభుత్వాలను కూల్చి కార్మిక రాజ్యం స్థాపనకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ లెనిన్ సామ్రాజ్యవాద గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన గొప్ప మహనీయుడన్నారు. భారతదేశానికి రష్యా చేసిన సహాయాన్ని గుర్తుచేసారు. నేడు భారతదేశంలో కార్మికులపైన, రైతులపైన పెద్దఎత్తున దాడి జరుగుతోందన్నారు. మతం పేరుతో ప్రజలను చీల్చి దోపిడీశక్తులకు తోడ్పడుతున్న ప్రభుత్వాలను కూలదోసి ప్రజాస్వామ్య హక్కులను, కార్మిక, కర్షకుల హక్కుల రక్షణకోసం కృషి చేయాల్సిన అవసరం నేడు ఉందన్నారు. అందుకు ఈ ఏడాదిపొడుగునా లెనిన్ శత వర్ధంతి సభలు జరిపి పెట్టుబడిదారీ వ్యవస్థకు సోషలిస్టు వ్యవస్థగల తేడాలను ప్రజలకు వివరించాలన్నారు.

## ఉత్తరాఖండ్ సీఎంకు విశాఖ శారదాపీఠం ఆహ్వానం



**విశాఖపట్నం, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఉత్తరాఖండ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామిని విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి ఆదివారం కలిసారు. డెహ్రాడూన్ లోని సీఎం అధికారిక నివాసానికి వెళ్ళి పీఠం వార్షికోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసారు. ఫిబ్రవరి 15 – 19తేదీల మధ్య వార్షికోత్సవ వేడుకలు ఉంటాయని, ఆ సమయంలో పీఠానికి వచ్చి రాజశ్యామల అమ్మవారి అనుగ్రహం, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు అందుకోవాల్సిందిగా కోరారు. విశాఖ శ్రీ శారదాపీఠం రిషికేష్ వేదికగా చేపడుతు న్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దామి గుర్తు చేసుకు న్నారు. శివాలిక్ పర్వత శ్రేణుల్లో ఆదివాసీలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. చాతుర్మాస్య దీక్ష సందర్భంగా రిషికేష్ వేదికగా పీఠాధిపతులు చేపడుతున్న కార్యక్రమాలపై తనకున్న అవగాహనను సీఎం దామి గుర్తు చేసుకున్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేసిన మోడీ ప్రభుత్వానికి ధార్మిక సంస్థలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా రాజశ్యామల అమ్మవారి ప్రసాదాన్ని స్వాత్మానందేంద్ర స్వామి సీఎం చేతికి అందించారు.

## రావుపల్లిలో అయోధ్య రాముని అక్షింతలు వితరణ

**- రామమందిరం కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ**

**- ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేసిన భక్తులు**



**గరుగుబిల్లి, జనవరి 21, మేజర్‌న్యూస్:** అయోధ్యనుంచి వచ్చి న రామస్పర్శిత అక్షింతలను మండలపరిధిలోని రావుపల్లి గ్రామములో శ్రీఉమారామలిం గేశ్వర స్వామి భజన మండలి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి పంపిణీచేశారు. ఈమేర కు మేళతాళాలతో భక్తులు భజన చేసుకుంటూ అయోధ్యనుంచి వచ్చిన శ్రీరామ స్పర్శిత అక్షింతలను గ్రామములోని ఆయా వీధు లలో ఇంటింటికి పంపిణీ చేశారు. అదేవిధముగా జైశ్రీ రామ్,జైశ్రీరామ్,జైజైశ్రీరామ్ అనే మంత్రాన్ని108సార్లు జపి స్తూ అక్షింతలను పంపిణీ చేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలోశ్రీ ఉమారామలింగేశ్వ రస్వామి భజనమండలిసభ్యు లు బంకుపల్లి సూర్యనారాయ ణశర్మ (సూర్యంపంతులు) గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), చింతాడ తవిటాచారి,కమిటీసభ్యులు,భక్తులు అధికసం ఖ్యలో పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో చురుగ్గాకుల గణన కార్యక్రమం

**ఉల్లి భద్రలో వీఆర్వో ధనుంజయ రావు, కార్యదర్శి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం**



**గరుగుబిల్లి, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామసచివాలయాల పరిధిలో కులగనన కార్యక్రమం చురుగ్గా జరుగుతోం ది. గ్రామ ఉల్లిభద్ర గ్రామరెవెన్యూ అధికారి మాదలింగి ధనుంజయ రావు, గ్రామపం చాయతీకార్య దర్శి ఉప్పల పెదకోటేశ్వరరావు ఆధ్వర్యంలో కులగణన కార్యక్రమ మును నిర్వహిస్తు న్నారు.కులగనన ప్రక్రియను ఉన్నతాధికారుల నిర్దేశించిన లక్ష్యంలోగా పూర్తి చేయను న్నామని పేర్కొన్నారు.అదేవి ధంగా మండల పరిధిలోని అన్నిగ్రామ సచివాలయాల పరిధిలోని ఆయా గ్రామాలలో కులగణన కార్యక్రమమును ప్రారంభించడం జరిగిందన్నా రు.ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## సిగ్గు లేని వైసీపీ ప్రభుత్వం త్వరలో ఇంటికే

**టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, జనవరి 21, మేజర్‌న్యూస్ :వైసీపీ ప్రభుత్వం ఇంటికి వెళ్తే తప్ప ఈ రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడదని టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని నిలువుదోపిడి చేయడానికే వైసీపీ అధికారంలోకి వచ్చిందన్నారు. జగన్ తాడేపల్లి కి పరిమితమై రాష్ట్ర పరిపాలన గాలికి వదిలేశారని దుయ్యబట్టారు. ఎన్నికల వేళ ప్రజలను సీఎం జగన్ మభ్యపెట్టి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాస్తూ దళితులపై దాడులు చేసి సిగ్గులేకుండా అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించారని పేర్కొన్నారు. అసలు డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని తాకే అర్హత సీఎం జగన్ కు లేదన్నారు. అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే వారిపై ఎస్మా ప్రయోగించారని, రాష్ట్రంలో మహిళలు కు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో వైసీపీ కి రాష్ట్ర ప్రజలు రాజకీయ సమాధి కట్టనున్నారని, వైసీపీ ప్రభుత్వానికి కేవలం 80 రోజులు మాత్రమే సమయం ఉందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి విశాఖ లో భూకబ్జాలు, దోపిడీలు పెరిగిపోయాయని, బీచ్ రోడ్డులోని రామానాయుడు స్టూడియో ను కొట్టేయాలని వైసీపీ నాయకులు చూసారని, రామానాయుడు స్టూడియో దోపిడీ పై మా ఎమ్మెల్యే వెలగపూడి సుప్రీంకోర్టు లో కేసు వేయడంతో ఆ స్టూడియో విషయంలో సుప్రీంకోర్టు వైసీపీ కి మొట్టికాయలు వేసిందన్నారు. ఆ స్టూడియో ను దోచుకోవడం కోసం ఏకంగా వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌ను వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా మార్చుకున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే మాస్టర్ ప్లాన్ ను మార్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జగన్ విశాఖ ను గంజాయికి, దోపిడీలకు రాజధాని చేశారని, రామానాయుడు స్టూడియో వ్యవహారంలో సీఎం జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అక్రమంగా టిడిఆర్ లు పొందినవారు రానున్న రోజులలో జైలు కు వెళ్లడం ఖాయమన్నారు. వివిఎమ్ఆర్డిఏ మాస్టర్ ప్లాన్ మార్పులు పై న్యాయపోరాటం చేస్తామని, ప్రభుత్వం డబ్బులతో వైసీపీ నాయకులు వారి సొంత స్థలాలకు రోడ్లు వేసుకుంటున్నారని ఆరోపించారు.

## వైసీపీ ప్రభుత్వం ఇంటికెళ్తేనే రాష్ట్ర అభివృద్ధి : గౌతు శిరీష



**పలాస, జనవరి 21, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో పరిపాలిస్తున్న వైసీపీ ప్రభుత్వం ఇంటికి వెళ్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పలాస నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గౌతు శిరీష అన్నారు. ఐదేళ్లలో ఆదాయం పెరగలేదు, ఉద్యోగాలు రాలేదు, వైసీపీ ప్రభుత్వం వచ్చాక బాదుడే బాదుడు. సంక్రాంతి కానుక క్రిస్మస్ గిఫ్ట్ రంజాన్ తోఫా ఏమయ్యాయి? తెలుగుదేశం పరిపాలనా కాలంలో నాణ్యమైన మద్యం సరఫరా చేసాం వైసిపి ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యంతో ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. మద్యనిషేధం చేశాకే ఓటు అడుగుతానన్న జగనన్న మాట ఎక్కడ? అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ సమస్యలు కరెంటు సార్జీలు చెత్త పై పన్ను పెంచి ప్రజలు నడ్డి విరిచారు. వైసీపీ పాలనలో నష్టపోయింది బడుగు బలహీన వర్గాలే. వైసీపీ నేతల వేధింపులతో రాష్ట్రంలో ఎస్సీలు ఎస్టీలు ఆత్మహత్యలు చేసుకున్నారు.29 మంది దళిత ఎమ్మెల్యేలను ట్రాన్స్ఫర్లు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కింది. చెల్లికి న్యాయం చేయలేని అన్నా ప్రజలకు ఏం చేస్తాడు. రాజధాని పేరుతో ఐదేళ్లు మూడు ముక్కలాట ఆడారు. గిరిజన సంక్షేమాన్ని పక్కకు నెట్టి ఎస్సీ ఎస్టీల సబ్ ప్లాన్ నిధులను పక్కదో పట్టించారు. అమ్మ ఒడి 15 వేస్తానని చెప్పి ఒక్కరికే 13000 ఇచ్చిన ఘనత జగన్ రెడ్డి దే. బీసీలకు ఒక్క పైసా కేటాయించని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే. యువత నిరుద్యోగులుగా మారిపోయి రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి నెట్టిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతు శిరీష. రాష్ట్ర ప్రజలందరూ అర్థం చేసుకొని తెలుగుదేశం ప్రభుత్వానికి పట్టం కట్టాలని చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు.

## సోషలిస్టు వ్యవస్థాపకులు కామ్రేడ్ వి ఐ లెనిన్

**సిపిఐ సీనియర్ నాయకులు చాపర్ర సుందర్ లాల్**



శ్రీకాకుళం/నరసన్నపేట, జనవరి 21, మేజర్‌న్యూస్: లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సిపిఐ పార్టీ ఆఫీస్ క్రాంతి భవన్లో వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పోరాటాలకు మార్క్సిజాన్ని అనువర్తింపజేసి, శ్రమజీవులందరినీ విప్లవ మార్గాన నడిపించిన ఘనత లెనిన్ దని, లెనిన్ మరణించి వందేళ్లయినప్పటికీ నేటికీ లెనిన్ మన స్మృతి పథంలో మెదులుతూనే ఉన్నారని, దోపిడీ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడానికి ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాతగా ఆయన నిలిచారని అన్నారు. దోపిడి, పీడన నుంచి మానవులకు విముక్తి చేయడానికి మార్క్స్ ఎంగిల్స్ పదును పెట్టిన సిద్ధాంత వెలుగులో లెనిన్ చూపిన బాటలో పయనించడమే ఆయనకు నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. వర్గ రహిత, దోపిడీ రహిత సమాజం కోసం లెనిన్ ఎనలేని సేవలను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డోల శంకరరావు, చిక్కాల గోవిందరావు, ముజ్జాడ యుగంధర్, పట్టణ సహాయ కార్యదర్శి కొమర భాస్కరరావు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్, వసంత్ మహిళా సమైక్య నాయకురాలు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 28 పాత పెన్షన్ సాధనకై సభను జయప్రదం చేయండి

**రాజకీయ పార్టీలు వారి వైఖరిని స్పష్టం చేయాలి**



**శ్రీకాకుళం/నరసన్నపేట, జనవరి 21, మేజర్‌న్యూస్:** స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లాఅధ్యక్షులు ఎల్ బాబురావు అధ్యక్షతన జరిగిన ఆఫీస్ బేరర్ సమావేశం లో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన రాజమండ్రిలో పాత పెన్షన్ సాధనకై నినదిద్దాం పేరుతో సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభకు రాష్ట్రంలో ఉండే అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తున్నామని వారందరూ వారి సిపిఎస్ విషయంలో వారి వైఖరిని స్పష్టం చేయాలని యుటిఎఫ్ పక్షాన కోరుతూ ఈ సభకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఆర్థిక సంబంధమైన బకాయిలను విడుదల చేయాలని రెండో విడత పోరాట కార్యక్రమంలో ఈనెల 24వ తేదీన జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అప్పటికి బకాయిలు విడుదల చేయని పక్షంలో ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరవధిక నిరాహార దీక్షలు జరుగునని తెలిపారు .మున్సిపల్ సమస్యల పరిష్కారం నిమిత్తం ఈనెల 25వ తేదీన కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జరుగునని అని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ 30 శాతం ఐ ఆర్ వెంటనే ప్రకటించాలని పిఆర్సి విధివిధానాలను రూపొందించాలని 18 వేల కోట్ల పైబడి బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు కే దాలయ్య, బి ధనలక్ష్మి ,కోశాధికారి బి రవికుమార్ ,జిల్లా కార్యదర్శులు హెచ్ అన్నాజీ రావు ,బి శంకర్రావు ,జి శ్రీ రామచంద్ర మూర్తి, పి సూర్యప్రకాశరావు, జి సురేష్ ,వై వాసుదేవరావు, జి మాధవరావు ,టీవిటీ భాస్కరరావు, పి మురళీధర్ రావు, బి శ్రీను, బి గౌరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజం వికసిస్తుంది

**సెంట్రల్ యూనివర్సిటీవైస్ ఛాన్సలర్ టివికట్టిమణి**



**గరుగుబిల్లి, జనవరి 21, మేజర్ న్యూస్:** జట్టు ట్రస్ట్ ఆధ్వర్యం లో డాక్టర్ డి పారినాయుడు అధ్యక్షతన జరిగిన విద్యా సదస్సు – ఉపాధ్యాయుల సామాజిక భాధ్యత అనే అంశంపై ఆదివారం సరస్సు జరిగింది.ఈకార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఛాన్సలర్ టివికట్టిమణి మాట్లాడుతూ సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు విద్య చాలా అవసరమని, ప్రతి ఒక్కరూ చదువుకోవడం ద్వారానే విజ్ఞానాన్ని పొందగలరన్నా రు.అదేవిదముగా దేశఆర్థిక వ్యవస్థను సుస్థిరం చేయడం లోనూ, సమసమాజనిర్మాణం లోనూ, ప్రజలకనీస అవసరా లను తీర్చడంలోనూ విద్య యొక్క ప్రాధాన్యత చాలా ఉందని తెలిపారు. నేటి సమాజం సామాజిక, మానసిక మరియు ఆరోగ్య రుగ్మతలతో బలహీనమవుతుందని, వాటన్నింటినీ అధిగమించి, ఆరోగ్య కరమైన సమాజ నిర్మాణానికి రసాయన ఎరువులు, పురుగుమందులు లేని, ప్రకృతి వ్యవసాయ విధానాల ద్వారా పండించిన పంటలు వినియోగించడం ఒక్కటే మార్గమని అభిప్రాయపడ్డారు. పంటల్లో విచక్షణారహితంగా ఉపయోగిస్తున్న రసాయనాలు సకల జీవరాశుల మనుగడపై ప్రతికూల ప్రభావం చూపుతోం దని, సమాజం వికసించాలంటే విద్యతో పాటు వ్యవసాయ విజ్ఞానంకూడా అవసరమేన నిపేర్కొన్నారు.ఉపాధ్యాయు లు భావితరాలకు దిక్సూచి వంటివారని,వారిచేతిలో ఉన్న జ్ఞానమనే ఆయుధాన్ని సరియై న పద్ధతిలో వినియోగించి నప్పుడు ఆవిద్యార్థులు జ్ఞాన సంపన్నులై వికసిల్లుతారన్నా రు.అందువల్లనే ఉపాధ్యాయు లకు ప్రకృతివ్యవసాయం పై శిక్షణ ఇవ్వడంద్వారా వారి పాఠశాలల్లో విద్యార్థుల ద్వారా నేరుగా వ్యవసాయ విధానాలు అమలుచేసి వారికిపని అనుభ వం కల్పించడంతోపాటు వారి యొక్క స్వంతభూముల్లో, వారియొక్క తల్లిదండ్రుల ద్వారా ప్రకృతి వ్యవసాయం అమలు చేసేందుకు వీలు కలుగుతుందని, తద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయగలమని,సమా జానికి సురక్షిత ఆహారం అందించగలమని అభిప్రాయ పడ్డారు.ఈసందర్భంగా జట్టు ట్రస్ట్ రైతు సాధికార సంస్థ కొరకు రూపొందించిన పూర్వ ప్రాథమిక పాఠశాలలు – ప్రకృతి వ్యవసాయ పరిచయం పుస్తకావిష్కరణ చేసి ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకతను వివరించారు.జట్టు ట్రస్ట్ ప్రకృతి వ్యవసాయ విస్తరణకై చేస్తున్న కృషిని అభినందించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రఫైనాన్స్ కమిషన్ సభ్యులు,ఆంధ్రాయూనివర్సిటీ మాజీ రెక్టార్ ప్రొఎం ప్రసాద రావు మాట్లాడుతూ మన దేశం వ్యవసాయాధారిత దేశమని, వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించడం ద్వారా మాత్రమే ఆర్థిక అభివృద్ధి సాధ్యపడు తుందన్నారు.విచ్చల విడిగా ఉపయోగిస్తున్న రసాయన ఎరువులు పురుగుమందులు వలన పంటదిగుబడులు తగ్గడమే కాకుండా నికర ఆదాయం తగ్గిపోవడం మనం గమనిస్తున్నామన్నారు.రైతు కష్టాల్లో ఉంటే సమాజం ఆరోగ్యకరంగా ఉండదని అందువల్లనే పాడి పంటలు ఆవశ్యకతను గుర్తించి రెండూ ఉండేలా చర్యలు తీసుకోవా లని, ప్రకృతివ్యవసాయంలో పెట్టుబడులు తగ్గడమే కాకుం డా నికరాదాయం పెరుగుతూ వస్తుందని, దీనితో పాటు భూతాపం తగ్గి పర్యావరణం ఆహ్లాదకరంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ఉపాధ్యాయుడు తన వంతు బాధ్యతగా పాఠశాలల్లో ప్రకృతి వ్యవసాయ విధానాలతో పంటల నమూనాలు అమలు చేయడం ద్వారా విద్యార్థులకు వ్యవసాయ మరియు ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకతను వివరించవచ్చునని తెలి పారు.జట్టువ్యవస్థాపకులు మరియు ముఖ్య సలహాదారు డాక్టర్ డి పారినాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులే ప్రకృతి వ్యవసాయ విస్తరణ సమర్థవంతంగా చేయగలరని, రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు,మారుతున్న ఋతువులు,క్షీణిస్తున్న పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో ఉపాధ్యా యుల పాత్రచాలాఉందన్నా రు.ప్రకృతి వ్యవసాయ విధానా లు విద్యార్థులకు అందించడం ద్వారా మాత్రమే అదిసాధ్య పడుతుందని తెలిపారు.పార్వ తీపురం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు కార్యసిద్ధు లని, వారు విద్యార్థులను ఆరోగ్యకర సమాజం వైపు నడిపించగలరని సమాజ నిర్మాణంలో వారి పాత్ర అమోఘమైనదని తెలిపారు. ఈ సందర్భంగా జట్టు ట్రస్ట్ కు విశ్రాంత ఉపాధ్యాయుడు పి ఎస్ ప్రకాశరావు ఇచ్చిన విరాళంతో నిర్మించిన భవన శిలాఫలకం ఆవిష్కరించిన సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కట్టిమణీ ప్రకా శరావు మాస్టర్ ను అభినం దిస్తూ సేవాభావం మూర్తీభ వించిన ప్రకాశరావు వంటివారు నేటిసమాజానికి చాలా అవసర మని అన్నారు. పిఎస్ ప్రకాశ రావు ముద్రించిన ఎనిమిది పదుల పిఎస్ పి ఎందరికో స్ఫూర్తి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అడ్మి నిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సూర్యనారాయణ,ఎ పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. భానుమూర్తి,ఎ పి టి ఎఫ్ పార్వతీపురం జిల్లా అధ్యక్షులు ఎం.మహేష్,విజయనగరం జిల్లా అధ్యక్షులు బుఖారీ బాబు, జనరల్ సెక్రెటరీ పి.శ్రీనివాస్, సీనియర్ లీడర్స్ రౌతు వాసుదేవరావు,బి జోగి నాయుడు,ఎన్ బాలకృష్ణారా వు,ఉపాధ్యాయులు కిలపర్తి దాలినాయుడు, పక్కి రవీంద్ర నాథ్, బొంతలకోటి శంకరరావు, సిలబస్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ తుంబలి శివాజీ,150 పాఠశా లల నుండి ఉపాధ్యాయులు, జట్టు ట్రస్ట్ డైరెక్టర్ నారు సింహా ద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్లనాటి రోడ్డు సమస్య తీరుతున్న వేళ

## - కంబకాయ కూడలి నుండి జాతీయ రహదారి వరకు సీసీ రోడ్ నిర్మాణం

## - మేజర్ పంచాయతీ సర్పంచ్ బుర్లల్లి శంకర్



**నరసన్నపేట, జనవరి 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని కంబకాయ కూడలి నుండి జాతీయ రహదారివరకు సుమారు 14 లక్షల రూపా యల వ్యయంతో 30 అడుగుల వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్ తెలియజేశారు. గత ఎన్నో ఏళ్లగా పరిష్కారం కాని సమస్యను, ప్రజల ఇబ్బందులను ఈ రోడ్డు నిర్మాణంతో తీర్చినట్లు అవుతుందని, కంబకాయ జంక్షన్ ప్రాంతం ఇరుకుగా ఉండడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అందరికీ ఆమోదయోగ్యంగా రోడ్డు నిర్మాణాన్ని 30 అడుగుల వెడల్పుతో నిర్మించేందుకు ఆదివారం కొలతలు నిర్వహించినట్లు, రోడ్డు నిర్మాణ పనులు కూడా ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ తెలియజేశారు. ఈ పనుల నిర్వహణలో కొలతలు పర్యవేక్షణలో వార్డు సభ్యుల పాపారావు,పంచాయతీ ఈవో సవర చిన్నారావు ఇతర పంచాయతీ అధికారులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# అప్స జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈగల. వేణుగోపాలరావు



**నరసన్నపేట, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ( అప్స) శ్రీకాకుళం జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎన్నుకున్న అప్స ప్రతినిధులు. ఈ ఎన్నికలో శ్రీకాకుళం జిల్లా అప్స ప్రధాన కార్యదర్శిగా ఈగల వేణుగోపాలరావు ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాలరావు ఎన్నిక పట్ల నరసన్నపేట నియోజకవర్గ అప్స సభ్యులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ అప్స అధ్యక్షులు వెలమల భాస్కరరావు, కార్యదర్శి రంజిత్ కుమార్, ట్రెజరర్ ఐ. రవికుమార్ గౌరవాధ్యక్షులు సి. ఆర్. శ్రీనివాసరావు, బోర రామారావు, శివకుమార్, అసిరినాయుడు, దాసు, చిట్టిబాబు, ఇతరకార్యవర్గ సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

# టిడిపి లోకి భారీ చేరికలు



**రేగిడి, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలం లోని కొండవలస, లక్ష్మీపురం గ్రామాల్లో ఆదివారం పలుకుటుంబాలు వైసిపి ని వీడి టిడిపి లో చేరారు. వీరందరినీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కొండవలస నుండి మాజీ సర్పంచ్ తుమ్మి పద్మావతి అధ్యాయక్షతన 100కుటుంబాలు, లక్ష్మీపురం లో మాజీ సర్పంచ్ కెంబూరు అప్పలనాయుడు తో పాటు 200కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనపై ప్రజలు విసిగి పోయారని,ఏ వర్గం వారు కూడా సంతోషంగా లేరని అన్నారు.టిడిపి ప్రభుత్వం లోనే ప్రజలకు భద్రత ఉంటుందని ప్రజలు గ్రహించారన్నారు. వైసిపి నాయకులు దోచుకోవడం తప్ప రాష్ట్రప్రయోజనాలకోసం ఎప్పుడూ ఆలోచన చేయలేదని, వైసిపి ప్రభుత్వం లో నిత్యావసర వస్తువుల పై ధరలు పెంచి సామాన్య ప్రజలకు భారం మోపారని మండిపడ్డారు.రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు పాలన కోరుకుంటున్నారన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి చరమగీతం పాడి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతుందని దీంతో ప్రతి కుటుంబం ఎంతో బాగుపడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్, మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు దూబ ధర్మారావు, మాజీ జడ్పీటీసీ ఎం ఉషారాణి, నాయకులు పాలూరి రామినాయుడు, వావిలపల్లి నాగభూషణం, గురాన రమేష్, గురాన వాసునాయుడు, చల్ల భుజంగరావు, బాలి రామినాయుడు, ధనుంజయ్, శ్రీనివాసరావు, రాజాం, వంగర, సంతకవిటి మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

17 సూర్య శ్రీకాకుళం

# ప్రమాదంలో యువకుడు మృతి



**పాచిపెంట, జనవరి 21, మేజర్ న్యూస్:** మండలంలో గల పోలీస్ స్టేషన్ సమీపంలో పాచిపెంట కు చెందిన భవిరెడ్డి పవన్ కుమార్(25) శనివారం సాయంత్రం విజయనగరం నుండి పాచిపెంట వైపు వస్తుండగా మోటార్ బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో తలకు బలమైన గాయం తగిలింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు, కుటుంబీకులు సాలూరు తరలించి చికిత్స అందించిన ప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యుడు తెలిపారు. పవన్ కుమార్ లాయర్ కోర్సు ఫైనల్ ఇయర్ చదువుతూ సీనియర్ లాయర్ దగ్గర శిక్షణ తీసుకుం టున్నాడు. సంక్రాంతి పండుగ నిమిత్తం విజయవాడ నుంచి స్వగ్రామమై న పాచిపెంట చేరుకున్నాడు. తన సొంత పనుల నిమిత్తము శనివారం విజయన గరం వెళ్లి తిరిగి వస్తుండగా స్వగ్రామానికి కొద్దీ దూరంలో ఈ సంఘటన జరిగిం ది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన పవన్ కుమార్ ను బంధువులు సాలూరు సిహెచ్ సికి తరలిస్తుండగా ప్రాణాలు విడిచాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి నారాయణ రావు తెలిపారు.

# పోర్టులో ప్రాధాన్యత లేకుంటే ఆమరణ దీక్షకు సిద్ధం

**సంతబొమ్మాళి, జనవరి 21, మేజర్‌న్యూస్:** టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జిగా ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాసును ప్రకటించడంపై సంతబొమ్మాళి మండలానికి చెందిన ఓవర్గం వైసీపీ నాయకులు అసమ్మతి వ్యక్తం చేశారు. ఆకాశలకవరం పంచాయతీలో ఆదివారం 13 మంది సర్పంచులు,9 మంది ఎంపీటీసీలు తో కలిసిన పలువురు నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థిగా దువ్వాడ శ్రీనివాస్ ను ప్రకటించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పలు తీర్మానాలు చేశారు. గడచిన నాలుగున్నర ఏళ్ళుగా కార్యకర్తలను, నాయకులను విస్మరించి ఇప్పుడు ఓట్ల కోసం రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. సొంత పార్టీ నాయకులు కార్యకర్తలకు పనులు చేసి పెట్టలేని నాయకులు తమకు వద్దంటూ నిరసన తెలియజేశారు. అంతేకాకుండా తన కుటుంబాన్ని పట్టించుకోలేని వ్యక్తి ప్రజలకు ఏం న్యాయం చేస్తారని విమర్శించారు. గత 8 నెలలుగా ఇన్చార్జి బాధ్యతలు వహించిన దువ్వాడ వాణికి అధిష్టానం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**మూలపేట పోర్టుపై నియంతృత్వ పోకడలు.**

మూలపేట పోర్టు పై వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి దువ్వాడ శ్రీనివాస్ నియంతత్వపోకడలపై సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాసితుల్లో వర్గాలు సృష్టించి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా పోర్టు కాంట్రాక్టు సొమ్ము తన ఖాతాలో వేసుకుని లక్షలాది రూపాయల దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని అదిష్టానం దృష్టికి తీసుకువెళ్లామని వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. స్థానికులకు తగిన ప్రాధాన్యత



కల్పించకపోతే నిరాహార దీక్ష చేపడతామని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ దువ్వాడ తీరుతో ప్రభుత్వంలో ఉండి కూడా తమ పనులేవి చేసుకోలేకపోయామని ప్రజల్లో ఎలా తిరగాలని ప్రశ్నించారు. పార్టీకి ఎల్లప్పుడు విధేయులమే కానీ దువ్వాడకు సహకరించబోమని వారి అభిప్రాయం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సుబ్బు పుణ్యవతి, మండల వైసీపీ అధ్యక్షుడు జీరు బాబురావు, పార్టీ నాయకులు సుగ్గు రామిరెడ్డి బి మోహన్ రెడ్డి, కే అప్పారావు, డి భూషన్ రెడ్డి, ఆర్ రామిరెడ్డి, బి సుధాకర్, అంగ జనార్ధన్, కోళ్ల భాస్కర రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేనకు ప్రజాదరణ 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ'

## - సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి

**సారవకోట, జనవరి 21, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం లో రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు టీడీపీ జనసేన పార్టీలను ఆదరించి గెలిపించాలని సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ విజ్ఞప్తి చేశారు . క్లస్టర్ 6 బుడితి యూనిట్ ఆవలింగి గ్రామం మరియు పంచాయతీ లో "బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ప్రజలతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సైకో జగన్ పాలనతో విసిగిపోయారని, తాడేపల్లి మరియు స్థానిక ముఠా దోపిడీని గమనించారని, రాష్ట్ర దోపిడీకి పాల్పడుతున్న వైసీపీ నేతల అరాచకాలకు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సారవకోట మండల పరిధిలో అన్ని గ్రామాల్లో టీడీపీ జనసేన శ్రేణులను అక్కున చేర్చుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో కంటే మిన్నగా రాష్ట్ర ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు చంద్రబాబు మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. యువగళం పాదయాత్రలో లోకేష్ బాబు 226 రోజుల్లో 97 నియోజకవర్గలు 3132 కిలోమీటర్లు పాదయాత్ర'లో కోటిన్నర మంది రాష్ట్ర ప్రజలతో మమేకం కావడం ఒక రికార్డని కితాబునిచ్చారు. పాదయాత్రలో లోకేష్ బాబుని రాష్ట్ర



ప్రజలు తమ సొంత బిడ్డలా ఆదరించారని పేర్కొన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో టీడీపీకి ఆదరణ పెరిగిందనేందుకు ఇటీవల పార్టీలో చేరికలే కాకుండా రానున్న రోజుల్లో ఉధృతంగా చేరికలు ఉంటాయని అని పేర్కొన్నారు. టీడీపీ జనసేన కూటమి గెలుపు రాష్ట్రానికి అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి పొన్నాన శంకరరావు, టీడీపీ నాయకులు బోర ధనుంజయ నాయుడు, ముద్దాడ లక్ష్మణరావు, సోనెల శ్యాంసుంద్రావు, రవి తదితరులు పాల్గున్నారు.

---

## నేడు తారకరామ కాలనీలో

# సహస్ర దీపాలంకరణ

## భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు



**బొబ్బిలి, జనవరి 21, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణ పుర ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి తె 22.01.24ది సోమవారం అయోధ్యలో శ్రీ రామ మందిరం లో విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం జరుగుతున్న విషయము అందరికీ తెలిసినదే ఆ సందర్భముగా బొబ్బిలి తారకరామా కాలనీ నందు శ్రీ శ్రీ గాయ త్రీ సహిత విరాట విశ్వకర్మ ఆలయ నిర్మాణము ప్రాంగణము వద్ద సహస్ర దీప అలంకరణ మహోత్సవము ఆలయ కమిటీ వారు నిర్వహిస్తూ ఉన్నారు కావున రామభక్త మహాశయులంతా విచ్చేసి శ్రీరామ మంత్రాన్ని పఠించి దీపాన్ని వెలిగించినట్లయితే శ్రీరాముని కృపకు పాత్రులు కాగలరని ఆయురారోగ్యం అష్టైశ్వర్యములతో ఉండగలరని కోరుకుంటున్నాం.

## అంగన్వాడీ యూనియన్ నాయకులు

# చలో విజయవాడ భగ్నం

## పోలీసుల అదుపులో అంగన్వాడి యూనియన్ నాయకులు



**బొబ్బిలి, జనవరి 21, మేజర్‌న్యూస్:** అంగన్వాడి యూనియన్ నాయకులు ఛలో విజయవాడ కార్యక్రమాన్ని ఆదివారం పోలీసులు భగ్నం చేశారు.ఈ మేరకు బొబ్బిలి అంగన్వాడీ యూనియన్ నాయకులు జె. కామేశ్వరి, సునీత, ఉమాగౌరి, అనురాధ లను చలో విజయవాడ కు వెళ్లకుండా అదుపులో తీసుకొని, సొంత పూచీకత్తు పై సాయంత్రం విడిచి పెట్టినట్లు ఎస్ఐ చదలవాడ సత్యనారాయణ తెలిపారు.

# మద్దివలసలో ఘనంగా సీతారామ శోభాయాత్ర

**వంగర, జనవరి 21, మేజర్‌న్యూస్:** నేడు అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం నాడు మద్దివలస గ్రామంలో బ్రాహ్మణ కులస్థులు సీతారాముని చిత్రపటాన్ని ఊరేగించారు.సీతారామా చారిట బుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఘనంగా సీతారాముని శోబాయాత్ర చిత్రపటం తో శోబాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అన్నిపుర వీదుల్లో ఊరేగింపుగా సీతారాముని నినాదాలతో వీధి వీధిన తిరిగారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరవల్లి సురేష్ ముఖర్జీ ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతరం ప్రసంగించారు. కోట్లాది మంది భారతీయుల శతాబ్దాల కల నెరవేరేందుకు ఇంకా ఒక్క రోజు సమయం మాత్రమే ఉంది! రామ మందిర ప్రారంభోత్సవం కోసం చారిత్రక అయోధ్య నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబైందన్నారు. ఓవైపు రామ నామ స్మరణ,మరోవైపు పటిష్ఠ బందోబస్తు మధ్యఅయోధ్యవాసులు ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. రామ మందిర ప్రారంభోత్సవం నకు ఏర్పాట్లన్నీ పూర్తయినట్లు వివరించారు.రామ మందిర ప్రారంభోత్సవం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. ప్రధానిమోదీ అయోధ్యకు వెళ్లిన తర్వాత సోమవారం మధ్యాహ్నం 12 గంటల 20 నిమిషాల నుంచి 1 గంట వరకు జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొంటారనీ,వేద పండితులు, సంప్రదాయాలు, ఆచారాల మధ్య ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇది దేశానికే గర్వకారణంగా పేర్కొన్నారు. అనంతరం 7వేల మందితో కూడిన భారీ సభను ఉద్దేశించి ప్రసగిస్తారు ప్రధాని మోదీఅన్నారు. అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవాన్ని లక్షలాది మంది ప్రజలు టీవీల్లో లైవ్? ద్వారా వీక్షిస్తారని అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్టుగానే ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. టీవీతో పాటు ఆన్?లైన్? వేదికల్లో ఈవెంట్?ని ప్రత్యక్ష ప్రశారం చేయనుంది. మరోవైపు.. రామ మందిర ప్రారంభోత్స వాన్ని కనులారా చూసేందుకు.. బీజేపీ పాలిత ప్రాంతాలతో పాటు ఒడిశా ప్రభుత్వం కూడా పబ్లిక్? హాలీడేని ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు హాఫ్? డే సెలవు ఇచ్చింది.ఇండి యాలోనే కాకుండా.. విదేశాల్లో కూడా రామ మందిరం వైబ్స్? కనిపిస్తున్నాయి! అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠ జరిగే సమయంలో అమెరికా వాషింగ్టన్? డీసీ, జర్మనీ ప్యారిస్?, ఆస్ట్రేలియా సిడ్నీతో పాటు వివిధ దేశాల్లో.. సాంస్కృతిక కార్యక్రమాలు జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. వీటిని విశ్వ



హిందు పరిషద్?, 60 దేశాల్లోని హిందు సమాజాలు నిర్వహిస్తున్నాయి. పటిష్ఠ బందోబస్తు మధ్య అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవాన్ని నేరుగా చూడ వచ్చును. మరోవైపు.. రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని చూసేందుకు.. 7వేల మందికిపైగా ప్రముఖులకు ఆహ్వానాలు పంపించినట్లు శ్రీ రామ జన్మభూమి ట్రస్ట్? ద్వారా తెలిసింది. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటన లు జరగకుండాఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం భారీ బందోస్తును ఏర్పాటు చేశారు. ఇప్పటికే.. చారిత్రక అయోధ్య నగరం భద్రతా వలయంలోకి జారుకుంది. నగరంలోని అనేక చోట్లు ట్రాఫిక్? ఆంక్షలు విధించారు. పోలీసులు,కెమికల్?, బయోలాజికల్?, రేడియోలాజికల్?, న్యూక్లియర్? దాడులను అడ్డుకునే విధంగా శిక్షణ పొందిన అనేక ఎన్?డీఆర్?ఎఫ్? బృందాలును ఏర్పాటు చేశారు.ఇవి సోమవారం నాడు అయోధ్యలో కోలాహలం నెక్స్? లెవల్?లో ఉంటుందని అందరు భావిస్తున్నారు. అయితే లిస్ట్?లో లేని చాలా మంది అయోధ్యకు చేరుకుంటున్నారు. దేశ నలుమూలల నుంచి చాలా మంది సైకిళ్లు, బైక్స్?, నడక మార్గాల్లో ఆయోధ్యకు తరలి వెళుతున్నారనిసమాచారం.మద్దివలసలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరవల్లి సురేష్ ముఖర్జీ, మద్దివలస , కొట్టిస సర్పంచ్ లు పార్వతి లక్ష్మి , మాజీ జెడ్పిటిసి ప్రతినిధి ఉత్తరావల్లి గణేష్ బెనర్జీ ,మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు భగవతి సోషల్ మీడియా వినోద్ కుమార్ ,గ్రామ పెద్దల కూర్మినాయుడు, శ్రీనివాసరావు లక్ష్మునాయుడు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్లు విఫలం

## ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



**రావికమతం, జనవరి 21, మేజర్‌న్యూస్:** చోడవరం నియోజకవర్గానికి తన హయాంలో మూడువేల కోట్ల నిధులు తీసుకొచ్చినప్పటికీ దీనిని ప్రజలకు చేరవేయడంలో గ్రామ వాలంటీర్లు వెనుకబడ్డారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన గ్రామ వాలంటీర్లు ప్రజా ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పెన్షన్లు, నాడు నేడు పనులు నవరత్నాలు లో భాగంగా చేయూత, ఆసరా ఫీజు రీయింబర్స్ అమ్మఒడి తదితర పథకాలతో పాటు జగనన్న కాలనీ ఇళ్లకు నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాలకు మూడు వేల కోట్ల రూపాయ లు నిధులు తీసుకొచ్చానన్నారు. ఈ అభివృద్ధిని గ్రామ వాలంటీర్లు వారి పరిధి లోని 50 ఇళ్లకు చేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు, ప్రభుత్వ పాలన ఇళ్ల ముంగటికే తీసుకొచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో గ్రామ వాలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చినప్పటికీ ముఖ్యమంత్రి ఆశయం నెరవేర్చడంలో వాలంటీర్లు వెనకబడారన్నారు . ఇకనైనా సంక్షేమ పథకాలు మంజూరుకు ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు ప్రజల చెంతకు చేరవేసేందుకు వాలంటీర్లు కృషి చేయాలని కోరారు.

**తొలి సమరభేరికి తరలిరండి**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 27న భీమిలి సమీపంలో నిర్వహించనున్న మొదటి ఎన్నికల రీజనల్ సమర భేరికి మండలం నుంచి ప్రతి గ్రామ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సర్పంచులు, వార్డు మెంబర్లు ఎంపీటీసీలు జడ్పీటీసీ, కోఫరేటివ్ సంఘ అధ్యక్షులు, నామినేటెడ్ పదవులు పొందిన క్రియాశీలక నాయకులు హాజరుకావాలని కోరారు మండలం కనీసం వెయ్యి మంది తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు,కంచిపాటి జగన్నాథరావు, గుమ్ముడి సత్యదేవ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వైయస్ఆర్ సీపీ క్యాడర్ తో దువ్వాడ ఆత్మీయ కలయిక



**కోటబొమ్మాళి, జనవరి 21, మేజర్‌న్యూస్:** టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలంలో టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ. శ్రీనివాస్ విస్తృత స్థాయి పర్యటనలో భాగంగా మండలంలో పలు గ్రామాల్లో వైఎస్ఆర్సీపీ క్యాడర్ తో ఆత్మీయ కలయిక జరిపారు. దీనిలో భాగంగా చిన్నసాన గ్రామంలో యల్లయ్య ఆధ్వర్యంలో, రామేశ్వరం గ్రామంలో బెలమర.మహేష్ ,ఎంపీటీసీ పంకు రాము, అప్పారావు ఆధ్వర్యంలో, కొత్తపల్లి గ్రామంలో దుబ్బ. వెంకటరావు, సర్పంచ్ బొమ్మాళి రాము, దుబ్బ.సింహాచలం,అరేపల్లి రవి, కొప్పల.గోపాల్, అల్లు కళ్యాణి ఆధ్వర్యంలో, సరియాపల్లి గ్రామంలో పిట్ట శ్రీను, వెలమల. హరి, శివ, బి. తులసి నాయుడు ఆధ్వర్యంలో, దంత గ్రామంలో గొండు. మురళి చాందినీ, కమల కుమారి, ఎక్స్ ఎంపీటీసీ చల్ల తిరుపతి, వి కుమారు ఆధ్వర్యంలో, కురుడు గ్రామంలో సర్పంచ్ కోతి చిన్నారావు, ఎంపీటీసీ చుక్క లోకేష్, పొన్నాన మోహన్ , దండాసి. సింహాచలం, తోట సింహాచలం, రొక్కం సత్యనారాయణ, తోట శ్రీరాములు ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు నాయకులు ను కలవడం జరిగింది..ఈ కార్యక్రమం లో భాగంగా కోటబొమ్మాళి మండల పిఏసిఎస్ అధ్యక్షులు బాడాన మురళీ, సత్యరాజు, జెసిఎస్ కన్వీనర్ నాగు, నేతింటి. అప్పల స్వామి, బోయన. నాగేశ్వర రావు, వైస్ ఎంపీపీ దుక్క రామకృష్ణ ,సిమ్మన్న మాస్టారు, కామినా యుడు, రామరాజు, రెడ్డి లక్ష్మణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొడ్డు వెంకటర మణ, ఎంపీటీసీ చెంచులు, సర్పంచ్ మెట్ట సింహాచలం, వైస్ సర్పంచ్ దాసరి. సిమ్మయ్య, శివ రెడ్డి గారు, మెట్టు వాసు, సర్పంచ్ రమణ గారు వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కొట్యాడ లో ఇంటింటి కొళాయి పనులు ప్రారంభించిన ఎంపీపీ గేదెల



**లక్కవరపుకోట, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలం కొట్యాడ గ్రామం లో ఆదివారం జలజీవన్ మిషన్ పదకములో భాగంగా చేపడుతున్న ఇంటింటి కొళాయిల ఏర్పాటు పనులకు ఎల్ కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ప్రారం భించారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ప్రతీ ఇంటికి సంక్షేమం పథకాలు అందించడం తో పాటు ప్రతి ఇంటికి మంచి నీరు అందించడమే వైసీపీ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం, ఇదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయం అని, ఎస్ కోట నియోజక వర్గ శాసన సభ్యులు కడు బండి శ్రీనివాసరావు నాయకత్వంలో ఈ జిల్లాలో అత్యంత ముందుగా శృంగవ రపుకోట నియోజకవర్గంలో ఈ కార్యక్రమాలు చేపట్టడం మనందరి అదృష్టంగా భావించాలని తెలియజేశారు, ఇటువంటి గొప్ప ముఖ్యమంత్రిని రానున్న ఎన్నికల్లో మరల ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ కొట్యాడ దేవి కొట్యాడ మహేష్ ఏ ఎంసీ డైరెక్టర్ యర్రా శ్రీనివాసరావు కొట్యాడ దేముడు పంచాయతీ కార్యదర్శి గోవింద తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కుల గణన సర్వే



**తెర్లాం, జనవరి 21, మేజర్‌న్యూస్:** ఆదివారం సెలవు కూడా లెక్క చేయకుండా సచివాలయం ఉద్యోగులు వైద్య సిబ్బంది వాలెంటీర్లు కుల గణన సర్వే ముమ్మరం చేశారు. ఇంటింటికి వెళ్లి ఖచ్చితమైన ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. తె ర్లాం మండలంలో గల అన్ని గ్రామాల్లో వాలంటీర్లు సైతం వివరాలు సేకరణ లో తల మునకలవుతున్నారు. కుల గణన విది విధానాలు ఎంపిడివో ఎస్. రామ కృష్ణ సంభందిత అధికారులు కుఈ వరకే తెలియ జేశారు. కుల గణన లో కులాలు తోపాటు వారి జీవన విధానం పై న మనుగడ సాగిస్తున్న జీవరాశులు వివరాలు సేకరణ కూడా నిర్వహిస్తున్నారు. ఈ నెల 28 వ తేదీ వరకు జరిగే కుల గణన సర్వే విజయ వంతం చేసేందుకు ఎంపీడీవో రామకృష్ణ క్షేత్ర స్థాయి లో పర్య వే క్షణ జరిపి ఉద్యోగులను అప్రమత్తం చేయడం విశేషం. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు సచివాలయం ఉద్యోగులు ఏ.ఎన్.ఎం.లు వాలీంటీర్లు హడావిడి చేస్తూ విధులు చేపట్టడం మరో విశేషం.

# వైసీపీ ప్రభుత్వం పాలనలో అభివృద్ధి సూన్యం మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, జనవరి 21, మేజర్‌న్యూస్:** వైకాపా ప్రభుత్వంను ఇంటికి పంపితే గానీ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవధని తుంది - నియోజవర్గ టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు లక్కవరపుకోట మండల కేంద్రంలో నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిలి నివాసం వద్ద ఆదివారం మీడియా సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మంగళవారం వస్తే అప్పులు ఎవరిస్తారు ఎక్కడ తీసుకుందాం అనే ధ్యాస తప్పా, గత ఐదేళ్లల్లో రాష్ట్ర అభివృద్ధి, ఆదాయం, ఉద్యోగాలు, పారిశ్రామిక అభివృద్ధి వంటి వాటి గురించి ఆలోచించ లేకపోగా వైకాపా ప్రభుత్వం వచ్చాక పేదవారి నడ్డి విరిచేలా అన్ని వస్తువులపై బాదుడే బాదుడు అని లలిత కుమారి వై సి పీ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేసారు . సంక్రాంతి కానుక, క్రిస్మస్ గిఫ్ట్ లు, రంజాన్ తాఫాలు ఏమయ్యా అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు నాణ్యమైన మద్యం సరఫరా చేస్తే, వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం తెచ్చి ప్రజల జీవితాలు నాశనం చేస్తున్నాయని మండిపడ్డారు. జగన్ పాదయాత్రలో మద్యం పూర్తిగా నిషేధం చేశాకే 2024లో ఓటు అడుగుతాన్న అన్న మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. చెత్తపై పన్ను వేసిన మొట్టమొదటి చెత్త ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు. 200 యూనిట్లులోపు కరెంటు వాడే ప్రతి పేదవారికి కరెంటు ఉచితం అన్న మాట కూడా నేటికీ అమలుపర్చలేని అసమర్థత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని అన్నారు. ఈ సైకో రెడ్డి పాలనలో పంట కాలువలలో నీళ్లకు బదులు రైతు కన్నీళ్లు పారుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమ లేక ఉన్న పరిశ్రమంలో వెళ్ళగొట్టే వైసిపి ప్రభుత్వం ఉపాధి లేక యువ తను మరియు రాష్ట్ర ప్రజలను మోసం చేసి నమ్మకద్రోహం వల్ల వారందరూ ఉపాధి కోసం బయటకు వెళ్లే బతకాల్సి వస్తుందని, వైసీపీ పాలలో బడుగు, బలహీన వర్గాలే ఎక్కువ నష్ట పోయారని విచారం వ్యక్తం చేసారు . వైసీపీ నేతల వేధింపులతో ఎస్సీలు ఆత్మహత్య చేసుకుంటున్నారని, భూ కబ్జా దారులకు అండగా నిలిచిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని, ఈ ప్రభుత్వంలో భూ రక్షణ చట్టంలోకి వస్తే రాష్ట్ర ప్రజల భూములన్నీ జగన్ రెడ్డి, వైసిపి ముఖ్య నేతల కనుసన్నల్లోకి వెళ్లిపోతాయని పేర్కొన్నారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతూ, రాష్ట్రంలో ఇసుక మట్టి దోపిడీ చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అరకు కాఫీకి అంతర్జా తీయ స్థాయి గుర్తింపు ఇస్తే, వైసీపీ ప్రభుత్వం మాత్రము గంజాయిని ప్రోత్సహిస్తుందని అన్నారు. గిరిజన సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 16 పథకాలను నిలిపివేసిన జగన్ రెడ్డి 2024లో ఓడించాలని పిలుపునిచ్చారు. టిడిపి పోలవరం ప్రాజెక్టును డబ్బయి బా శాతం పూర్తి చేస్తే జగన్ రెడ్డి పూర్తిగా నాశనం చేశారని, పోలవరం ముంపునకు గురైన ఏడు మండలాలకు టిడిపి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసి అన్ని విధాల ఆదుకునే బాధ్యత తీసుకుంటుందని ఆమె అన్నారు. టిడిపి అధికారం వచ్చిన తర్వాత అంగన్వాడి కార్యకర్తలు అభిమానులను పరిష్కరిస్తామని అన్నారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను రాష్ట్ర పేద ప్రజలందరికీ అందించే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని ఆమె వెల్లడించారు. మరో 80 రోజులు పాటు రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత పనిచేయాలని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలందరూ ఓటు ఆయుధముతో పూర్తిగా వైసిపి ప్రభుత్వంను ఇంటికి పంపిస్తే గాని రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల శ్రీను (వెంకటరమణ), రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ టిడిపి పార్లమెంట్ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, విశాఖ టిడిపి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి నక్కరాజు చిన్న రాము, క్లస్టర్ ఇంచార్జ్ పొట్నూరు వేంకట రత్నాజీ, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు ఖాసాపేట సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, నియోజకవర్గ ఐడిటిపి ఇన్చార్జ్ అనకాపల్లి చెల్లయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ కష్టసుఖాల్లో అండగా ఉంటా

## జనసేన తరపున ఓటేసి ఆదరించండి



**పూసపాటిరేగ, జనవరి 21, మేజర్‌న్యూస్:** మాయ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన వైయస్సార్ పార్టీని ఇంటికి సాగనంపి జనసేన, తెదేపా కూటమిని అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ లోకం మాధవి ఆదివారం పిలుపునిచ్చారు. పూసపాటిరేగ రాజు వీధిలో ఏర్పాటు చేసిన మండల జనసేన పార్టీ కార్యాల యాన్ని లోకం మాధవి లాంఛనంగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమమును ఉద్దేశించి లోకం మాధవి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని దాకాయంటూ సామాన్యులు బతకలేని పరిస్థితిలో ఉన్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన జగన్ కల్తీ మద్యాన్ని ప్రవేశపెట్టి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారంటూ మండిపడ్డారు. తక్కువ రేటు ఉన్న లిక్కర్ను అధికతర్ల కు అమ్మి సామాన్యులు బతుకుల బుగ్గిపాలు చేయడం జగన్ ప్రభుత్వానికే దక్కిందంటూ జగన్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. సంక్షేమ పథకాలు పేరు చెబుతున్న జగన్ ఆ పథకాలు కూడా వైకాపా ప్రభుత్వానికి చెందిన వారికే పథకాలు వచ్చి వేరే పార్టీ వారికి ఉండు చేయి చూపుతున్నారంటూ ఘాటుగా విమర్శించారు. రాష్ట్రాన్ని దోచుకు తింటున్న జగన్ ప్రభుత్వం పల్లెల్లో మాత్రం అభివృద్ధి శూన్యంగా మారిందని. గ్రామపంచాయతీలో స్వచ్ఛమైన తాగునీరు గాని, వీధి కాలువలు గాని పరిశుభ్రత లేక నరక కోపాలుగా మారాయి అంటూ అందుకుగానుకొన్న గ్రామాల లో తన సొంత నిధులతో కాలువలను పరిశుభ్రం చేయిస్తున్న విషయాన్ని వివరించారు. జనసేన పార్టీ తరపున తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నెల్లిమర్ల నియోజక వర్గం హైదరాబాదుకు దీటుగా అభివృద్ధి చేస్తానని ఇందులో ఏమాత్రం సందేహం లేదని ఘంటాపదంగా తెలిపారు. అనంతరం పూసపాటి రాకు చెందిన బిజెపి నాయకుడు తిరుమల రాజు జనసేన పార్టీలో చేరగా అతనికి పార్టీ కండువా వేసి సాదరంగా లోకం మాధవి ఆహ్వానించారు. అంతకుముందు స్థానిక చేపల మార్కెట్ నుంచి లోకం మాధవి ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లోకం ప్రసాద్, మండల జనసేన పూసపాటిరేగ, భోగాపురం అధ్యక్షులు జలపారి శివ, వందనాల రమణ, మత్స్యకార విభాగం రాష్ట్ర జనసేన కార్యవర్గ సభ్యులు కారి అప్పలరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలి రోటరీ క్లబ్ కి పాల్ హారిస్ పురస్కారాలు ప్రదానం



**బొబ్బిలి, జనవరి 21, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ రోటరీ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పాల్ హారిస్ పేరుమీద రొటేరియన్స్ సేవలను గుర్తిస్తూ ఇచ్చే ప్రతిష్టాత్మక డాక్టర్ పాల్ హారిస్ పురస్కారాన్ని బొబ్బిలి రోటరీ క్లబ్ సభ్యు లు అందుకున్నారు. ఆదివారం విజయవాడలో అంగరంగ వైభవంగా రోటరీ డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సమావేశానికి అంతర్జాతీయ రోటరీ సంస్థ అధ్యక్షుని ప్రతినిధిగా హాజరైన పిడిజి సురేష్ హరి, డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావులు చేతుల మీదుగా చంద్ర కిషోర్, టి ఎన్ ఎస్ కార్తిక్, గెంబలి శ్రీనివాసరావు, సింద్రీ శ్రీనివాసరావు లకు రోటరీ డిస్ట్రిక్ట్ 3020 కాన్ఫరెన్స్ లో పాల్ హారిస్ పురస్కారాలను ప్రదానం చేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు తెలియచేసారు.

## నేడు అన్ని దేవాలయాల్లో పూజలు నిర్వహించాలి

**రామభద్రపురం, జనవరి 21, మేజర్‌న్యూస్:** అయోధ్యలో రామ జన్మభూమిలో రాముడు విగ్రహ ప్రతిష్ట జరుగుతున్నడంతో గ్రామాల్లో అన్ని దేవాలయాలు పూజలు నిర్వహించాలని సమరత సేవ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బాదంపూడి నాగ రామలింగేశ్వర శర్మ నాగబాబు కోరారు హిందువుల ఎన్నో కలలు నెరవేరుతుందని ఇటువంటి మంచి తరుణంలో పూజా కార్యక్రమంతో పాటు ఇంటి వద్ద సాయంత్రం ఐదు దీపాలు వెలిగించాలని కోరారు రాంబద్రపురం నుండి అరిక తోట వరకు భక్తులు పాదయాత్ర నిర్వహించి అధిక సంఖ్యలో రామ తీర్థ లకు తరలి వెళ్ళు ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమం విజయవంత చేయడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు

# తక్షణమే సిపిఎస్ రద్దు చేయాలని ఎపిటిఎఫ్ డిమాండ్




**బొబ్బిలి, జనవరి 21, మేజర్‌న్యూస్:** బొబ్బిలిలో ఎన్జీఓహోమ్ లో ఆదివారం రాష్ట్ర బాద్యులు బి. పద్మావతి అధ్యక్షతన జరిగిన ఎపిటిఎఫ్ జోనల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన దోకల రాములు సీనియర్ నాయకులు పలు ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడారు. ముఖ్యంగా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 2003లోపు ఉపాధ్యాయులుగా చేరిన మరొక రిక్రూట్మెంట్ ద్వారా వేరే ఉద్యోగం లో చేరిన ఉద్యోగులకు కూడాను వర్తింప చేయాలని కోరారు.117 జిఓ ను రద్దు చేయాలి. మాతృ భాషలోనే విద్యాభోదన పునరుద్దరించాలి. సిబిఎస్ సి సిలబస్ కాకుండా స్టేట్ సిలబస్ ను అమలుచేయాలి. మునిసిపల్ టీచర్లకు ఉద్యోగులకు పిఎఫ్ నెంబర్లను కేటాయించాలి. మునిసిపల్ టీచర్లకు సర్వీసు రూల్స్ ను రూపొందించాలి. పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపిటిఎఫ్ జోనల్ సమావేశం డిమాండ్ చేయడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల దుర్మరణం





**పూసపాటిరేగ, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలోని పేరాపురం జాతీయ రహదారి కూడలి వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల దుర్మరణం చెందారు. మండల కేంద్రమైన పూసపాటిరేగ పంచాయితీ శివారు గ్రామమైన గొల్లపేటకు చెందిన నక్కాన సురేష్ కుమార్(26), రమేష్ కుమార్(24) గా గుర్తించారు. వీరిద్దరూ విశాఖపట్నంలోని నక్కపల్లి లో రసాయనక పరిశ్రమలో కెమిస్ట్రీలుగా పనిచేస్తున్నారు. సంక్రాంతి పర్వదినం కావడంతో స్వగ్రామైన గొల్లపేటకు వచ్చి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపిన వీరు తమ తాత గారి ఇంటికి ఎరుకొండ గ్రామానికి ద్విచక్ర వాహనంపై శనివారం వెళ్లారు. వారితో సరదాగా గడిపి తన స్వగ్రామైన గొల్లపేటకు ఆదివారం వేకువ జామునే తిరిగి వస్తుండగా పేరాపురం జాతీయ రహదారి వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టరు ఢీకొట్టడంతో అన్నదమ్ములు సురేషు రమేష్ లు అక్కడకక్కడే దుర్మరణం చెందారు. మరికొన్ని గంటల్లో తన స్వగ్రామైన గొల్లపేటకు వెళ్లి అక్కడ నుంచి నక్కపల్లి లో ఉన్న పరిశ్రమకు విధులను నిర్వర్తించేందుకు వెళ్దామనుకుంటున్న సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. మృతుల స్వగ్రామైన గొల్లపేటలో విషాదఛాయలు అలముకున్నాయి. ఏడాది కిందట చెల్లెలు మనస్థాపంతో మృతి చెందగా తాజాగా ఇద్దరు అన్నదమ్ములు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఆ కుటుంబాన్ని కోలుకోలేని పరిస్థితి ఏర్పడింది. సురేష్ రమేష్ ల దుర్మరణం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఎస్సై బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఉత్తరాంధ్ర నుంచే ప్రారంభం

## - 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీలను అమలు చేసిన వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్

**బొబ్బిలి, జనవరి 21, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సమర శంఖం మోగించే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర నుంచే ఎన్నికల ప్రచారం ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారని బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు.ఆదివారం ఉదయం ఆయన బొబ్బిలి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో భీమిలిలో జరగనున్న బహిరంగ సభకు బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు,వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు,సోషల్ మీడియా మిత్రులు,వివిధ హోదాలో ఉన్న కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేసి ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఏప్రిల్ నెలలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ మన సీఎం జగన్మోహన్ రెడ్డి నే ముఖ్యమంత్రిగా చేసుకునే దిశగా అడుగులు వేయాలని కోరారు.ఇందులో భాగంగా ఉత్తరాంధ్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు,కార్యకర్తలతో ముఖ్యమంత్రి ఈనెల 27న భీమిలిలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామ వార్డు సభ్యుడు నుంచి నియోజకవర్గ ఎమ్మెల్యే,సమన్వయకర్త ,వివిధ నామినేటెడ్ పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, వైస్ చైర్మన్ చెలికాని మురళి, రామచంద్రపురం, బొబ్బిలి జెడ్పీటీసీ లు అప్పికొండ సరస్వతమ్మ, సంకిలి శాంతి కుమారి, విద్యాసంస్థలు అధినేత తూముల భాస్కరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, జెసిఎస్ కన్వీనర్ లు విశ్వేశ్వర రావు, దామోదర్, పిఎసిఎస్ అధ్యక్షుడు బొమ్మి అప్పలనాయుడు, ఎమ్మెల్యే కుమారుడు శ్రీకాంత్ మరియు వివిధ మండలాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కన్వీనర్ లు, మున్సిపల్ కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన మోసూరు గ్రామస్తుల చిరకాల వాంఛ



**పార్వతీపురం, జనవరి 21, మేజర్‌న్యూస్:** పాచిపెంట మండలంలో మారు మూల గ్రామాల చిరకాల వాంఛ నెరవేరింది. దీర్ఘకాలంగా ఎదురు చూసిన రహదారులు వచ్చాయి. అయితే వంతెనలు లేకపోవడం వలన దూర ప్రాంతాల ప్రజలు కొంత ఇబ్బందులకు గురి అయ్యారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర వారి ఇబ్బందులు తొలగిస్తామని మాట ఇవ్వడం దానిని వాస్తవ రూపంలోకి తీసుకువచ్చారు. పాచిపెంట మండలం మాతమూరు నుండి కాకూరు వరకు వెళ్ళే రహదారిలో రూ. 9.80 కోట్లు, మోసురు గ్రామానికి వెళ్లే రహదారిలో రూ. 7.60 కోట్లుతో నిర్మించిన వంతెనలను ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర ప్రారంభించి ఆయా గ్రామస్తులకు అంకితం ఇచ్చారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం రాజన్నదొరకు మేళా వాయిద్యాల నడుమ మోసూరు గ్రామస్తులు పల్లకిలో ఊరేగించారు. వంతెన నిర్మాణం పూర్తి అగుటకు కృషి చేసిన రాజన్నదొరకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజలందరికీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో మేలు చేసిందన్నారు. ముఖ్య మంత్రికి గిరిజనుల పట్ల ఎంతో అభిమానం అన్నారు. గిరిజనుల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమం దిశగా పనిచేస్తూ ప్రతీ ఒక్కరూ చదవాలని అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన., ఇళ్ల లబ్ధిదారులకు వడ్డీ రాయితీ, తదితర పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మారు మూల ప్రాంతాలకు సైతం రహదారి సౌకర్యం కల్పించాలని కృషి చేస్తున్నామని తెలిపారు. గిరిజనులు సౌకర్యాలను సద్విని యోగం చేసుకుని ప్రగతి పథంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి డా ఎం వి ఆర్ కృష్ణా జి, పాచిపెంట మండలం ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తాడ్డి చేరికతో టిడిపిలో జోష్

## - రాంబద్రపురం మండలంలో పార్టీకి పట్టు
## - శ్రీనివాసరావుకు పార్టీ కండువా వేసిన అధినేత చంద్రబాబు



**సాలూరు, జనవరి 21, మేజర్‌న్యూస్:** సాలూరు నియోజకవర్గం లో ఎన్నికల సమీపిస్తున్న వేళ తెలుగుదేశం పార్టీకి ద్వితీయ శ్రేణి నాయకత్వం నుండి ప్రజల పక్షాన రోజు రోజుకి ఆదరణ పెరుగుతుందని చెప్పొచ్చు. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక కార్యకలాపాలతో ప్రజల నుండి విముఖత ఎదురుగా పార్టీలో ఉంటూ నిర్లక్ష్యానికి గురైన ద్వితీయ శ్రేణి నాయకత్వం తెలుగుదేశం పార్టీలో చేరుతుండడం ఇటీవల ఉపేందుకుంది. అందులో భాగంగా రాంబద్రపురం మండలం పరిధిలో ప్రజాధరణ కలిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ శ్రీనివాసరావు తన అనుచరులతో కలిసి ఇటీవల బొబ్బిలి నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటనలో భాగంగా తాటి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శ్రీనివాసరావు నేతృత్వంలో కోట సిర్లం పరిధి గ్రామాల నుండి దాదాపు 300 కుటుంబాలు రాయవలస పంచాయతీ పరిధి గ్రామాల నుండి 150 కుటుంబాలు అలాగే మామిడి వలస పంచాయతీ గ్రామాల నుండి మరో 50 కుటుంబాలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరందరికీ చంద్రబాబు నాయుడు పార్టీ కండువాలను వేసి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించడం గమనార్హం. దీంతో తాటి శ్రీనివాసరావు తమ సొంత గూటికి చేరుకున్నట్లు అయింది. నియోజకవర్గ ఇన్చార్జి గుమ్మడి సంధ్యారాణి నేతృత్వంలో వీరంతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపుకు శక్తి వంచన లేకుండా కష్టపడి పని చేస్తామని గ్రామాల్లో పర్యటనలు జరిపి తెదేపా గెలుపుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తాటి శ్రీనివాసరావు అభయం ఇచ్చారు. అలాగే సంధ్యారాణి కూడా కొత్తగా చేరిన నాయకులకు సముచిత స్థానం కల్పించి పార్టీలో సగౌరవంగా ఆహ్వానిస్తున్నామని స్పష్టం చేశారు. తాటి శ్రీనివాసరావు చేరికతో రాంబద్రపురం మండలంలో పార్టీకి పూర్వవైభం వచ్చినట్లు అయింది దాదాపు 500 కుటుంబాలు చేరడంతో పార్టీ వర్గాల్లో ఆనందం మరిన్ని కుటుంబాలు పార్టీ తీర్థం పుచ్చుకునే విధంగా ప్రయత్నం చేస్తామని తాటి శ్రీనివాసరావు బాహాటంగా ప్రకటించడంతో అందుకు తగ్గ సామర్థ్యం ఉన్న నాయకుడు కావడంతో అధికార వైఎస్ఆర్సిపి వెన్ను లో వణుకు పడుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా శ్రీనివాసరావు చేరిక తెలుగుదేశం వర్గాలకు శుభసూచకం అనడంలో సందేహం లేదు.

# సూర్య పీఠంలో రామాయణ మంత్ర హవనం

## - అయోధ్య రామునికి అంకితం
## - బ్రహ్మశ్రీ వేమకోటి నరహర శాస్త్రి



**పార్వతీపురం, జనవరి 21, మేజర్‌న్యూస్:** మానవతా మూర్తి, ధర్మ దీప్తి, భారతీయ జీవన వికాస స్ఫూర్తి, సకల గునాభి రాముడు అయోధ్యలో స్థిర ప్రతిష్టకు సంసిద్ధుడైన తరుణంలో ప్రపంచం ఆ పుణ్య, పావన గడియలకై శతాబ్దాల ఎదురుచూపులు ఫలిస్తున్న శుభ సమయం పురస్కరించుకొని శ్రీ సూర్య పీఠంలో సూర్యవంశ కీర్తి పతాక రామచంద్ర ప్రభువుని కొలుస్తూ అంకితమిస్తూ యజ్ఞశాలలో సకల కార్యసిద్ధి రామాయణ మంత్ర హోమం అశేష శేముషినిది బ్రహ్మశ్రీ వేమకోటి నరహర శాస్త్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జరిగింది. రామ తారక మంత్రాన్ని పటిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీరామ జన్మస్థలం వేలాదిగా యతీశ్వరుల, యోగుల, మహర్షుల, తపస్వీల, ఉపాసకుల దివ్యధామంగా విరాజిల్లుతూ ప్రపంచానికి మోక్షపురంగా నిలుస్తుందని సప్త మోక్ష పురములలో మొదటిది అయోధ్య అని సరాల శాస్త్రి ఉద్ఘాటించారు. వేద భూమి ధర్మ భూమి కర్మభూమి భారతదేశం అని మరొకసారి రుజువు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేమకోటి వివేకానంద, కేశవ శర్మ, టి ఆర్ కృష్ణ శర్మలు వైదిక సహకారం అందించారు.

# శంబర అమ్మోరు సంబరానికి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

## సోమవారం నుండి తొలేళ్ళతో శ్రీకారం



**మక్కువ, జనవరి 21, మేజర్‌న్యూస్:** గిరిజనుల ఆరాధ్య దేవత, ఉత్తరాంధ్రుల కొంగు బంగారం అయిన శ్రీ శంబర పోలమాంబ అమ్మోరు సంబరానికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు సిద్ధం. 22 సోమవారం తొలేళ్ళుతో ఉత్సవం ప్రారంభం కావడంతో ఆలయ ఈఓ వివియస్ నారాయణ పర్యవేక్షణలో చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు సౌకర్యార్ధం అమ్మవారు చదురుగుడి, వనంగుడి ప్రాంగనాలలో క్యూలైన్లు ఏర్పాటును, విద్యుత్ దీపాలంకరణలతో మిరిమెట్లు గొలిపే విధంగా చేయడం విశేషం. అలాగే ఎండ వేడిమి తగలకుండా ఉండేందుకు చుట్టూ బెంగాల్ పెండిల్స్తో ఏర్పాటు చేసారు. భక్తులు దాహార్తిని తీర్చేందుకు మంచినీరు ఏర్పాటు చేయగా, చంటిపిల్లలకు పాలు కూడా క్యూలైన్లో అందించనున్నారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణను జిల్లా పంచాయతీ అధికారి బి సత్యనారాయణ పర్యవేక్షణలో ఆదివారం గ్రామ పురవీధుల్లో చేపట్టారు. అలాగే జాతరకొచ్చే ఆహుతులను అలరించేందుకు జెడ్పిహెచ్ఎస్ పరిసరాలలో పలు రకాల సర్కస్లు, యితరత్రా వినోదాలను సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం సెలవు దినం కావడంతో అమ్మవారుని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరేరు. 'భక్తులకు అందుబాటులో ప్రసాదాలు' భక్తులకు ఉచిత ప్రసాధాలను అందించేదుకు గ్రామంలోగల పాత సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఈఓ వివియస్ నారాయణ, సాలూరు ఫుడ్ ఇన్స్పెక్టర్ వారి పర్యవేక్షణలో 70 వేల లడ్డు ప్రసాధాలను తయారు చేయించారు. ఈ ప్రసాధాల తయారిలో మహిళలు ఉచితంగా అమ్మవారి జాతర సందర్భంగా పాల్గొనడం విశేషం. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం ఒక ఎత్తయితే, ఉత్సవ కమిటి లేకుండా జాతర ప్రతీ ఏటా జరిగే పోలమాంబ జాతర నిర్వహణకు, జాతర ముందు ట్రస్టు బోర్డు ను ఏర్పాటు చేసి కమిటీ చైర్మన్, సభ్యులను ఎన్నుకొని తదుపరి జాతరను జరుపుకోవడం ఆ గ్రామం యొక్క ఆనవాయితీ. అయితే ఆ దిశగా ఇప్పటివరకు ఆ చర్చలు పెద్దల సమక్షంలో శయోధ్యలేని కారణంగా, దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందనేది అందరి అభిప్రాయం. అందునా ఉత్సవ కమిటీ కూడా నియమించకపోవడంపై సర్వత్రా విమర్శలూ లేకపోలేదు. "పటిష్టమైన పోలీస్ బందోబస్తు నడుమ జాతర నిర్వహణ",,,,మన్యం జిల్లా యస్పి విక్రాంత్ పాటిల్ అధ్యక్షతన పటిష్ట మైన పోలీస్ బందోబస్తు నడుమ జాతర నిర్వహణ చేపట్టనున్నారు. జాతరలో భక్తులుకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు ఎదురవకుండా ఉండేందుకు అడిషనల్ యస్పి దిలీప్కుమార్, ఏయస్పి సునీల్ షారోన్ పర్యవేక్షణలో 3 డీయాస్పీలు,15 మంది సీఐలు, 40 మంది యస్సైలుతో కలసి సుమారుగా ఆరు వందల మందితో కట్టు దిట్టమైన ఏర్పాటు చేసారు. 'వైద్యం, విద్యుత్ నిరంతరం అందుబాటులో ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు తెలిపేరు. సాలూరు పార్వతీపురం డిపోలనుండి 90 బస్సులను జాతర సందర్భంగా నడుపుతున్నట్లు డిపో మేనేజర్ బాస్కర రెడ్డి తెలిపేరు".